## నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 9 : కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తామని, అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జోనల్ అధికారులు తెలిపారు సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందని.. ప్రజావాణిలో జడ్సీ, పలువురు అధికారులు ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలి పారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కొనసాగుతుందని డీసీలు గంగాధర్ వంశీకృష్ణ తెలిపారు.

## సామాజిక వాస్తవికతవైపే ఆధునిక తెలుగు సాహిత్య పయనం

కొండాపూర్ : అర్ధ శతాబ్దపు ఆంధ్రా కవిత్వం ప్రగతిశీల మార్గంలో నడిచిందని, 1910 నుంచి 1960 వరకు కొందరు సంప్రదాయ పద్యకవిత్వాన్ని అనుసరించినా గురజాడ, కృష్ణశాస్త్రి, కాళోజీ, దాశరథి, శ్రీశ్రీ వంటి వారు సామాజిక వాస్తవికతను ప్రతిబింబించే రచనలే చేశారని శ్రీపాద గోపాలకృష్ణమూర్తి తన గ్రంథంలో వివరించారని హెచ్‌సీయూ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాలం ద్వారా ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి అరసం రాష్ట్ర అధ్యక్షుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి అధ్యక్షత వహించారు. దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగులో భారతీయ అలంకార సిద్ధాంతాలు, సాహిత్య విమర్శ సూత్రాలతో తన రచన కొనసాగుతుందని, లండన్‌లో ఫిజిక్స్‌లో డాక్టరేట్ సాధించినా, ఆయన లోతైన సాహిత్య విమర్శను చేశారని, ఆధారం లేకుండా ఏ ప్రకటననూ చేయరని సోదాహరణంగా వివరించారు. తెలుగులో ఆధునికతా, నవ్య కవిత్వం అనేది ఒక్కసారిగా, ఒక వ్యక్తి పరంగా రాలేదని, భారత జాతీయ ఉద్యమం సంస్కరణ ఉద్యమం వంటి వాటి ప్రభావాలు భారతీయ దేశంలో ఆధునికతకు కారణమయ్యాయని, అదే తెలుగు సాహిత్యంలో కూడా ప్రతిబింబించిందని శ్రీపాద కృష్ణమూర్తి తన గ్రంథంలో నిరూపించారని విశ్లేషించారు. అనేకమంది ఈ సమావేశంలో అరసం రాష్ట్ర సభ్యులు ఆనంద్, డా. శివప్రసాద్, రచయితలు, రచయిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు కొనసాగించాలి



రాందేవ్ రావు వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కృష్ణారావు, వైద్యశాల మెడికల్ డైరెక్టర్ కమలాకర్, సీఈఓ యోబు, జర్నలిస్టు నాయకులు



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 9: జర్నలిస్టుల కుటుంబాలకు ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి రాందేవ్ రావు వైద్యశాల ఆధ్వర్యంలో కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వైద్యశాల నిర్వాహకులు విక్రందేవ్ రావు, మీరారావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు, మెడికల్ డైరెక్టర్ కమలాకర్ సీఈఓ ఎన్.యోబు ప్రారంభించారు. వైద్య శిబిరంలో వివిధ పరీక్షలను లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేవీ వివేకానంద, కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టు లు సమాజానికి అందిస్తున్న సేవలు గొప్పవాన్నారు. నిత్యం సవాళ్లతో కూడుకున్నది జర్నలిస్టు వృత్తి అని.. జర్నలిస్టులు ఆరోగ్యంగా జీవించాలన్నారు. వైద్య శిబిరంలో అన్ని రకాల పరీక్షలు చేయించుకొని ఆరోగ్య సమస్యలుంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పేదల కోసం పనిచేస్తున్న రాందేవ్‌రావ్ వైద్యశాల..జర్నలిస్టుల కోసం వైద్య శిబిరానికి నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు.. సిబ్బంది.. జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకు లు, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




వైద్యశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న డాక్టర్లు, సిబ్బంది

### వైద్యశాలలో మహిళా దినోత్సవం

రాందేవ్ రావు వైద్యశాలలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని.. ఆదివారం రాందేవ్‌రావు వైద్యశాల, శివానంద రిహాబిలిటేషన్ సెంటర్ అండ్ కుమిదినిదేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ మహిళ డాక్టర్లు సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యశాల రేకీథెరపి గ్రాండ్ మాస్టర్ లక్ష్మీ కమలాకర్‌ను సన్మానించారు. అమ్మ, అక్క, చెల్లి, స్నేహితురాలిగా ప్రేమకు ఉన్న అన్ని రూపాలను చూయించేది స్త్రీ అని.. విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న మహిళామూర్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మెడికల్ డైరెక్టర్ కమలాకర్, సీఈవో యోబు పాల్గొన్నారు.




## న్యూరల్ ఏఐతో.. స్మార్ట్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్

కొండాపూర్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో న్యూరల్ ఏఐ గవర్నెన్స్ సమ్మిట్ -2025ను ఆదివారం భారత్ లైట్ హౌస్ (బీఎల్‌హెచ్) నిర్వహించింది. ప్రజా పరిపాలనను న్యూరల్ ఏఐ గవర్నెన్స్ ఎలా మార్చగలదో, అధికారులు, విధాన నిర్ణేతలు, ఏఐ ఆలోచనా నాయకులు, వ్యవస్థాపకులను సదస్సు ఒకే చోటకు చేర్చింది.

భారత్ లైట్ హౌస్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహన్‌కుమార్ కె.ఆర్., సహ వ్యవస్థాపకురాలు దీప్తి గనుగపెంట ఆధ్వర్యంలో సమ్మిట్ నిర్వహించారు. మోహన్‌కుమార్ మాట్లాడుతూ.. న్యూరల్ ఏఐ గవర్నెన్స్ ప్రభుత్వ కార్యకలాపాలలో సామర్థ్యం, భద్రత, పారదర్శకతను పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు.

అత్యున్నత ప్రమాణాలతో డేటా భద్రతను కొనసాగిస్తూ, ప్రభుత్వాలకు నిర్ణయాలు తీసుకోవడానికి బలమైన కార్యాచరణను సృష్టించడం తమ లక్ష్యం అన్నారు. ఓపెన్-సోర్స్ ఎల్ఎల్ఎంల మాదిరిగా కాకుండా, పరిష్కారాలను ప్రభుత్వ నియంత్రణలో మౌలిక సదుపాయాలలో ఉన్న డేటాతో పొందవచ్చు అని చెప్పారు. సమావేశంలో ఎంపీ (రాజ్యసభ ) అయోధ్యరామిరెడ్డి ఆళ్ల, వ్యాపారవేత్త సందీప్ బుర్చండి, బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త దుంద్ర కుమార స్వామి, సామాజిక వ్యవస్థాపకులు మాలతి జయవేలు, ఐటీఐ హైదరాబాద్ జనరల్ మేనేజర్ గౌరబ్ ధార్ పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరం

మియాపూర్ : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని పట్నంలో పాలమూరు బిడ్డల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ సౌజన్యంతో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో 90 మందికి కంటి, రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం వ్యవస్థాపక సభ్యులు గోపాస్ రవీందర్, శ్రీధర్ పంతులు, కే. వెంకటేశ్, గోపాస్ చంద్రశేఖర్, కురమయ్య, శ్రీరామ్, సంతోష్, సాయి, వాసన్ ఐ కేర్ సంస్థ సభ్యులు శివ, బాలు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ కల్యాణం



దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ నాయకులు, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ ఆదివారం పటాన్‌చెరు నియోజకవర్గం, జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారంలో జరిగిన కట్ట మైసమ్మ, రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయన ఆయా ఆలయాల్లో పూజలు చేశారు. అమ్మవార్ల దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కృష్ణ అభిలాషించారు. కార్యక్రమంలో గడ్డపోతారం నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు



### అలరించిన నాట్యప్రదర్శన

కొండాపూర్, మార్చి 9 : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఒడిసీ, భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి. బెంగళూరు నుంచి విచ్చేసిన ఒడిసీ గురువులు డాక్టర్ మనసి పాండ్య రఘునందన్ తన శిష్యురాలు సంహితతో కలిసి పంచదేవి కృతి, పల్లవి, బాటు, దుర్గ, మోక్షం అంశాలను, వైదేహి సుభాష్ శిష్యబృందం భరతనాట్య ప్రదర్శనలో సకలగణాధిపతి, పుష్పాంజలి, నటేశకౌతం, పిబరే రామ రసం, కీర్తన, తిల్లాన అంశాలను మనస్విని, మోక్షిత, మీనాక్షి, పావిక, నిహారిక, ఆవిజ్ఞ, హరిణి, కార్తీక ప్రదర్శించి మెప్పించారు.



బోడుప్పల్: అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, సంజీవరెడ్డి

## మురుగు సమస్యను పరిష్కరించండి



నాగార్జున డ్రీమ్ ల్యాండ్ కు అనుకొని వెళ్తున్న మురుగునీరు

కుత్బుల్లాపూర్, మార్చి 9 : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి నాగార్జున డ్రీం ల్యాండ్ పక్కన బహిర్గత ఓపెన్ నాలా ద్వారా మురుగునీరు చేరి దోమలు, దుర్గంధంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. అనారోగ్యం పాలు అవుతున్న నేపథ్యంలో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు తమ సమస్యను వెంటనే పరిష్కరించేలా చొరవ చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## పీవీ ఎన్‌క్లేవ్ కాలనీ అభివృద్ధికి కృషి



కాలనీవాసుల సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

బాలానగర్ : పీవీ ఎన్‌క్లేవ్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం పీవీ ఎన్‌క్లేవ్ కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో కమ్యూనిటీ హాల్, రిటైనింగ్ వాల్, రాత్రి సమయాలలో కుక్కల బెడద, వీధి లైట్లు, డ్రైనేజీ, శానిటేషన్ సమస్యలను కార్పొరేటర్‌కు తెలిపారు. కాలనీవాసుల సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సేవలు అందించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ మారిన తర్వాత జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పనిచేయడం లేదని విమర్శించారు. పీవీ ఎన్‌క్లేవ్‌లో డ్రైనేజీ, శానిటేషన్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు జగదీశ్, కృష్ణ, మినీ పాండే, రవి నింజల్, నారాయణరావు పాల్గొన్నారు.



తమ డివిజన్లో పనిచేస్తున్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుల కాళ్లను ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ కడిగి, సన్మానించి బహుమతులను అందజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక నాయకుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. - మియాపూర్

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 9 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు ( కేజీ – రూపాయలు ) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 23, బెండ 50, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 20, కాకర 40, బీరకాయ 35, క్యాబేజి 10, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 20, కాలీఫ్లవర్ 20, దొండ 45, చిక్కుడు 50, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 30, ఆలుగడ్డ 20, కీరా 18, దోసకాయ 20, సోరకాయ 15, పొట్లకాయ (1) 20, కందగడ్డ 70, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 34, మామిడికాయ (1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 55, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 50 నుంచి 60, మునగకాయ(1) 6 నుంచి 8, పచ్చి బఠాని 50, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 180, అల్లం 80, వెల్లుల్లి 160, చింతపండు 140, కరివేపాకు 100గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## మూడు ముక్కలాడుతున్న ఐదుగురి అరెస్టు

దుండిగల్, మార్చి 9 : ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న శిబిరంపై బాచుపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. మూడుముక్కలాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి నుంచి ఐదు సెల్ ఫోన్లతో పాటు రూ.5వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చంద్రన్న కాలనీలోని ఇంట్లో మూడు ముక్కలాట (పేకాట )ఆడుతున్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఆదివారం సాయంత్రం పోలీసులు సదరు ఇంటిపై దాడులు నిర్వహించగా మూడు ముక్కలాట ఆడుతూ నిజాంపేటలోని జై భారత్ నగర్ కాలనీకి చెందిన విస్సకోడేటి ముని ( 8), ఇంద్రన్న కాలనీకి చెందిన డ్రైవర్ వి. కోటేశ్వరరావు (30), ఈశ్వర్ విల్లాస్ లోని గ్రీన్ లీఫ్ అపార్ట్మెంట్ వాచ్మెన్ నరసింగ మూర్తి (35), శ్రీ సూర్య విజయ ఐకాన్ అపార్ట్మెంట్ వాచ్మెన్ వి శ్రీనివాస్ (40), చంద్రయ్య (40)లు పేకాట ఆడుతూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. వీరి నుంచి రూ.5090 ల నగదు పాటు 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నారు.

# పటేల్ చెరువును సుందరీకరిస్తాం



డ్రోన్ సాయంతో రసాయనాల పిచికారీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్ ,అధికారులు

మియాపూర్, మార్చి 9; మియాపూర్ డివిజన్ పరిధిలోని అతిపెద్దదైన పటేల్ చెరువును పూర్తిస్థాయిలో సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. దశలవారీకా చెరువులన్నింటినీ తాగునీటి చెరువులుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు చెరువులో దోమల నివారణకు డ్రోన్ సాయంతో రసాయనాల పిచికారీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ శ్రీకాంత్ ఆదివారం ఎంటమాలజీ అధికారులతో కలిసి పరిశీలించారు. తొలుత చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించి. దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. మల్లిగ వాడ్ సంస్థ తోడ్పాటుతో గురునాథం చెరువు తరహాలో మిగిలిన చెరువులన్నింటినీ సంస్కరించి మురుగునీటి నిల్వను తొలగించి శుభ్రమైన నీటి కేంద్రాలుగా తీర్చి దిద్దుతామని కార్పొరేటర్ స్పష్టం చేశారు. చెరువు పరిసరాల్లో నివసించే ప్రజలు వ్యర్థాలను వేయవద్దని, చెరువుల పరిరక్షణ తమ బాధ్యతగా గుర్తించాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంటమాలజీ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



సీఎంకు పోస్ట్‌కార్డులు పంపుతున్న గురుకుల్ విద్యార్థినులు.

## సీఎం సార్ గురుకుల్‌ను పరిరక్షించండి

**ఘట్ కేసర్, మార్చి 9:** ముఖ్యమంత్రి గారు మా గురుకుల విద్యాలయాన్ని పరిరక్షించి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ విద్యాలయ పూర్వ విద్యార్థినులు ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి ఆదివారం పోస్ట్ కార్డులు పంపించారు. మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ చేపట్టిన సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమంలో భాగంగా గురుకుల్ విద్యార్థినులు పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు పోస్టు కార్డులను పంపించారు. పోస్ట్‌కార్డులు పంపించిన వారిలో గురుకుల విద్యార్థినులు ఆర్.గిరిజ, ప్రజ్ఞ, పావని, నవ్య సుష్మ పూర్వ విద్యార్థులు కంది ప్రేమ్, కుమార్, ఆంజనేయులు, శశిధర్, ఇమ్ము, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**చర్లపల్లి, మార్చి 9 :** ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డినగర్‌లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లలో నెలకొన్న సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కృష్ణారెడ్డినగర్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్ నాయక్, సురేశ్‌నాయక్, నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, సీసీఎస్ అధ్యక్షుడు ఎంపెల్లి పద్మారెడ్డి, శంకర్‌నాయక్‌లతో పాటు కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణారెడ్డినగర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### ఎల్ఆర్ఎస్ సందేహాల నివృత్తికి హెల్ప్ డెస్క్

మేడ్చల్ కలెక్టరేట్ : ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన సందేహాలు ఉంటే నివృత్తికి కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పనిదినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు. కాల్ సెంటర్ నం. 9492409781 ద్వారా ఎల్ఆర్ఎస్ సంబంధించి హాయం అయినా పొందవచ్చన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఆటోలో మరిచిన హ్యాండ్‌బ్యాగ్ అప్పగింత

హయత్‌నగర్ : ఆటోలో మర్చిపోయిన హ్యాండ్‌బ్యాగ్‌లో విలువైన బంగారు నగలు, నగదును తిరిగి వారికి అప్పగించిన ఘటన హయత్‌నగర్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వీరసత్య మల్లేశ్, భార్య శ్రీసూక్మతో కలిసి ఆంధ్రప్రదేశ్ నుంచి హయత్‌నగర్ సూర్యనగర్‌లో ఉండే స్నేహితుడు శరత్‌చంద్ర ఇంటికి బయల్దేరారు. హయత్‌నగర్‌లో బస్సు దిగి ఆటోలో సూర్యనగర్‌కు వెళ్లారు. ఆటోలో హ్యాండ్‌బ్యాగ్ మర్చిపోయారు. వెంటనే హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించి బ్యాగు, బంగారు నగలు రూ.14 వేలు నగదును అప్పగించారు.

**IN THE COURT OF PRINCIPAL DISTRICT JUDGE AT HANUMAKONDA**
**O.S. No. 287 OF 2022**
**(Old O.S. No. 47 F 2020)**

Between:-
Puli Vijayalakshmi and another ...Plaintiffs
And
1. Kota Niranjan Reddy
2. Puli Manjula ...Defendants

To,
**DEFENDANT NO.2/ RESPONDENT NO.2:** Puli Manjula, W/o. Late Sarotham Reddy, Aged about 51 Years, Occu : Homemaker, R/o.Flat No.601, Aditya Imperial Heights, Hafeezpet, Hyderabad, Telangana - 500049.

The Plaintiffs have filed this suit against you both Defendants, seeking damages to the tune of Rs.1,00,00,000/- (Rupees One Crore Only) from Defendant No.1. You have also been made a party, i.e., Defendant No.2. Since Defendant No.2 is not reachable at the address provided in the summons sent by the Hon'ble Court on several occasions regarding this case, the Hon'ble Court has directed the Plaintiffs to notify Defendant No.2 via publication about the date of appearance through this newspaper. The aforementioned O.S.No. 287/2022 (Old O.S.No. 47/2020) is posted for your (Defendant No.2) appearance on 27-03-2025. In this suit, an interlocutory application, vide I.A.No.365/2020, is also pending, and it is also posted to 27-03-2025 for your (Respondent/ Defendant No.2) appearance. You, Defendant No.2 (Respondent No.2 in I.A. No. 365/2020), is hereby directed to appear in person or through a counsel before the Hon'ble Principal District Judge's Court at Hanumakonda by 10:30 AM on the specified date, i.e., 27-03-2025.

COUNSEL FOR PLAINTIFF
Sd/- **A. JAYA SHANKAR**
Advocate
Waddepally. Hanumakonda. **Cell: 9346312988**
**// BY THE ORDER OF THE HON'BLE COURT //**